ఘనంగా వాసవి మాత జయంతోత్సవాలు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని వైశ్య భవన్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవాలు వైశ్యభవన కమిటీ, వాసవి క్లబ్, వనిత క్లబ్, యూత్ క్లబ్, ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ మేరు చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయంలో అమ్మవారి పతాకావిష్కరణ, పంచామృత అభిషేకం, కుంకుమపూజలు నిర్వహించారు. పుల్లూరి శోభారాణి శ్రీనివాస్ దంపతుల ఆర్థిక సహాయంతో అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేశారు. సందర్భంగా హెూమం నిర్వహించారు. అనంతరము అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు వాణి, పట్టణ ఆర్యవైశ్య మహిళావిభాగం అధ్యక్షురాలు సుష్మ, వాసవి క్లబ్ అధ్యక్షులు రవి, యూత్ క్లబ్ అధ్యక్షులు హరికిరణ్, గట్టు రవి, కొమరవెల్లి బుచ్చయ్య కూర శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, అయిత రత్నాకర్, పుల్లూరి శివకుమార్, మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు





నవతెలంగాణ-కొండపాక

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలైన సంఘటన కుకునూరు పల్లి మండల కేంద్రంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. సిద్దిపేట నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న కారు కుకునూర్ పల్లి గ్రామం లోకి రాగానే మూలమలుపు వద్ద అదుపుతప్పి డివైడర్ ని డికొనటంతో కారు బోల్తా పడింది. దీంతో కారు ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలు తగిలిన నౌషిన్ 28, , మన్సూర్ 35, మాసూద్ అలీ లకు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. కారులో వీరితోపాటు ప్రయాణిస్తున్న మూడు సంవత్సరాల పాపకు ఎలాంటి గాయాలు కాలేదు.



ఫామ్‌ల్యాండ్స్ పేరుతో అక్రమ వెంచర్లు

గుంటల్లో భూ రిజిస్ట్రేషన్లు..

ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు : స్థానికుల ఆరోపణలు

నవతెలంగాణ-గుమ్మడిదల

ఫామ్‌ల్యాండ్స్ పేరుతో అక్రమ వెంచర్లు చేస్తూ.. గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గుంటల్లో భూమిని రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని స్థానిక గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయ మై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పంచాయతీ కార్యాలయం దృష్టికి కూడా తెలియపరచకుండా రెవెన్యూ అధికారుల కనుసైగల్లో వ్యవహారం కొనసాగిస్తున్నారని తాజా మాజీ పాలకవర్గం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఫామ్‌లాండ్స్ పేరుతో వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.



జూన్ 8న పోలీస్ వారితో సమన్వయ సమావేశం

నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూన్ 8 తేదీన గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ మండల సేవాధికార సంస్థ చైర్మన్ బి.ప్రయాంక పేర్కొన్నారు. శనివారం పోలీస్ వారితో సమ న్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు పిలుపుమేరకు జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని వారు అభివర్ణించారు. కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు పోలీస్ విభాగము సంబందిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికీ న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి కోర్ట్ సిబంది తదితరులు పాల్గొన్నారు.



లక్ష్యం ఉంటే విజయమే

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థుల జీవితంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ చాలా కీలకమని, ఒక లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగితే విజయం వరిస్తుందని అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్ విద్యార్థులకు సూచించారు. అయిట సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంస పత్రాలతో పాటు క్యాష్ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఎవరిపై ఆధారపడకుండా తమకంటూ ఒక లక్ష్యం ఏర్పర్చుకోవలన్నారు. మీకిష్టమైన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జీవితంలో ఉన్నత స్థానంలో ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరును నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఇబ్రహీం, జుబేర్, అయిట సంస్థ మీడియా కోఆర్డినేటర్ నసీరుద్దీన్, అబ్దుల్ ఖుద్దుస్, కమాల్ తదితరులు పాల్గొన్నారు.



మోత్కులపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మెజిస్ట్రేట్ వి శివరంజని హాజరై న్యాయ సదస్సుపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో భూమి కొట్లాట, మద్యం తాగి వాహనాలు నడిపి కేసులపాలై ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, స్పెషల్ ఆఫీసర్ కవి కుమార్, అక్కన్నపేట ఎస్సై తాండ్ర వివేక్, న్యాయవాది కొంకటి శ్రీనివాస్, భూక్య రాజేందర్ గ్రామ కార్యదర్శి కార్తీక్ గౌడ్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

మెదక్ కుర్చీ.. ఎవరికో..!

బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో గెలుపుపై ధీమా



- నువ్వా నేనా అన్నట్లు ట్రైయాంగిల్ పోటీ
- పోల్‌మేనేజ్‌మెంట్‌పై బీఆర్ఎస్ ఆశలు
- కాంగ్రెస్ ఆశంతా ఆరు గ్యారంటీలు, బీసీ కార్డు
- మోడీ జపమే బీజేపీకి శ్రీరామ రక్ష

> మెతుకు సీమ మెదక్ ఎంపీ కుర్చీ ఎవరికి దక్కనుందో తేలాలంటే జూన్ 4 వరకు ఆగాల్సింది. అంతు చిక్కని ఓటరు నాడితో గెలుపోటములపై అనేక కోణాల్లో విశ్లేషణలు వస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీలు సైతం గెలుస్తామంటూ ధీమాగా ఉన్నాయి. పోటా పోటీగా సాగిన ట్రైయాంగిల్ పోటీతో ఓటర్లు వన్‌సైడ్‌గా ఓట్లు వేసిం దిలేదు. అందుకే రాజకీయ విశ్లేషకులకే కాదు అభ్యర్థులకు సైతం ఓటర్ల తీర్పు పట్ల స్పష్టమైన అభిప్రాయం రావట్లేదు. పైకి మాత్రం మూడు పార్టీల అభ్యర్థులు గెలుస్తున్నామని లెక్కలేస్తున్నారు. పోలింగ్ సరళి, ఆయా అసెంబ్లీ నియో జకవర్గాల వారిగా సామాజిక వర్గాల వారిగా పోలైన ఓట్లల్లో తమ వాటా ఎంత అనేది బూత్ కమిటీ స్థాయిలో పోస్టుమార్టం చేశారు. పోల్ మేనేజ్‌మెంట్ ఫర్‌పెక్ట్‌గా చేసిన ందున బీఆర్ఎస్‌లో గెలుపు పట్ల ధీమా వ్యక్తమవుతుంది. ఆరు గ్యారంటీలు, బీసీ కార్డు కలిసొస్తుందని కాంగ్రెస్ ఆశపడుతోంది. ఇక బీజేపీ అభ్యర్థి మోడీ జపం తన గెలుపుకు దోహదపడిందని చెబుతున్నారు.

జూన్ 4 వస్తేనే ఈ ఉత్కంఠకు తెర..

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆరు గ్యారంటీలు, బీసీ కార్డుపైనే కాంగ్రెస్ ఆశ

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీసీ వర్గానికి చెందిన ముదిరాజ్‌ను పోటీ పెట్టారు. నీలం మధు మొదటి సారి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఆయన సామాజిక వర్గం ఓట్లు గంపగుత్తగా పడితే భారీ మెజార్టీతో గెలుస్తారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు ప్రభావం ఉంది. ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఓడిపోయినా గ్రామాల్లో ఆ పార్టీ పట్ల సానుకూలత కనిపించిందని చెబుతున్నారు. అభ్యర్థి నీలం మధు పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఆ నియోజకవర్గంతో పాటు సంగారెడ్డిలోనూ ఓట్లు బాగా వచ్చినట్లు చెబుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి వెంట్రాంరెడ్డి పట్ల ఉన్న వ్యతిరేకత వల్ల సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాకలోనూ కాంగ్రెస్‌కు బలమైన ఓట్లు వస్తాయని లెక్కలేస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో వచ్చిన ఓట్లకు రెండింతలు వస్తాయంటున్నారు. సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ మెజార్టీ తగ్గుతున్నందున పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్, నర్సాపూర్‌లో కాంగ్రెస్‌కు అనుకూలత ఉన్నందున గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మదన్‌రెడ్డి కాంగ్రెస్ చేరడం నర్సాపూర్‌లో ఓట్లు పెరిగాయంటున్నారు. మెదక్‌లో రోహిత్ ఎమ్మెల్యేగా ఉన్నందున మెజారీ పెరుగుతుందని లెక్కలేశారు. అయితే కాంగ్రెస్ ప్రయోగించిన బీసీ కార్డు అంతగా వర్కవుట్ కాలేదనే చర్చ కూడా ఉంది. సిద్దిపేట జిల్లాపై ఫోకస్ తక్కువగా పెట్టడం వల్ల అక్కడ బీఆర్ఎస్ తర్వాత బీజేపీ ఎక్కువ ఓట్లు పొందిందనే అభిప్రాయముంది. పటాన్‌చెరులోనూ గౌడ సామాజిక వర్గం కాంగ్రెస్‌కు సహకరించలేదనే చర్చ కూడా వినిపిస్తుంది.

మెదక్‌పైనే బీఆర్ఎస్ ఆశలు..

రాష్ట్రంలో బీఆర్ఎస్ గెల్వగల్గే అవకాశం ఉన్నది కేవలం మెదక్‌లో మాత్రమే. పక్కా గెలుస్తున్నమని కాంగ్రెస్, బీజేపీ చెప్పే స్థానాల్లో మెదక్ లేదు. గెలిచేందుకు అవకాశం మాత్రమే ఉందంటున్నాయి. మెదక్‌లోని ఏడు అసెంబ్లీ నియోకవర్గాల్లోనూ బీఆర్ఎస్ నేతలు ఫర్‌ఫెక్ట్ పోల్‌మేనేజ్‌మెంట్ చేశారంటున్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాకలో పోల్‌మేనేజ్‌మెంట్ వందకు వంద శాతం చేశారు. అదే గెలుపునకు దోహదపడతుందని చెబుతున్నారు. మరో పక్క కేసీఆర్, హరీశ్‌రావు ప్రచారం, వారి స్వంత గడ్డ కావడంతో మెరుగైన ఓట్లు సాధించగలిగారు. కరెంట్, సాగునీటి ఎద్దడి వంటి సమస్యల్ని జనంలో ప్రచారంలో పెట్టగలిగారు. ప్రభుత్వ వ్యతిరేకత, గత ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలత బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయంటున్నారు. అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ఐఏఎస్ కావడం వల్ల ఉద్యోగులు, ఆ సామాజిక వర్గం ఓట్లు అధికంగా పడినట్లు తెలుస్తోంది. సిద్దిపేట జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో వర్కవుట్ చేసినంతగా సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, మెదక్‌లో చేయలేదంటున్నారు. ఆ మూడు స్థానాల్లో భారీ మెజార్టీ వస్తుందంటున్నారు. లక్షన్నర ఓట్లు అధికంగా వస్తే బీఆర్ఎస్‌దే గెలుపు అనే ధీమాలో ఉన్నారు. ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చిన రెండు లక్షల మెజార్టీ ఎంపీ ఎలక్షన్స్‌లోనూ రాకపోయినా లక్ష మెజార్టీ సాధించినా గులాబీ అభ్యర్థి గెలుపుకు అవకాశాల్లేకపోలేదనే చర్చ ఉంది. సంగారెడ్డి, మెదక్, పటాన్‌చెరు, నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఓట్లు క్రాస్ అయ్యాయంటున్నారు. వెంకట్రాంరెడ్డి పట్ల వ్యతిరేక ప్రభావం ఉందంటున్నారు.

మోడీ ప్రభావం బలంగా ఉందంటున్న బీజేపీ

ప్రధాని మోడీ ప్రభావం మెదక్‌లో బలంగా కనిపించిందని బీజేపీ చెబుతోంది. అభ్యర్థి రఘునందన్‌రావుకు బీజేపీ పరంగా పడే ఓట్ల కంటే నరేంద్ర మోడీ పట్ల ఉన్న క్రేజీతో యువత, వ్యాపారులు, ఉన్నత కులాలకు చెందిన ఓ సామాజిక వర్గం బీజేపీకి ఓట్లు వేసినట్లు లెక్కలేస్తున్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డిలో అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే అధికంగా వస్తాయంటున్నారు. దుబ్బాక, సిద్దిపేటలోనూ మోడీని చూసి ఓట్లు వేసినట్లు ఆ పార్టీ బావిస్తుంది. అయితే రఘునందన్‌రావుకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థులెవరూ సహకరించలేదు. సంగారెడ్డిలో పులిమామిడి రాజు పార్టీ మారారు. పటాన్‌చెరులో నందీశ్వర్ గౌడ్, అంజిరెడ్డిగోదావరి తెగబడి పనిచేయలేదంటున్నారు.

ఆదాయ వనరుల కోసం అన్వేషణ

మరి కొంతమందికి ఉపాధి అవకాశం

నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో చిరు వ్యాపారుల కోసం నిర్మించిన వేజ్ నాన్ వెజ్ మార్కెట్ మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఆరు నెలల క్రితం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ నుండి ఆదాయాన్ని సాధించాలని అంతేకాకుండా పలువురికి ఉపాధి చూపించాలని స్థానిక నేతలు దృష్టి పెట్టినట్లు సమాచారం. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. అతిపెద్ద మార్కెట్ ఉన్నప్పటికీ ఆదాయం వనరులు లేవని ఆదాయం సమకూర్చే విధంగా ప్రణాళికలు రచిస్తు న్నారు. మార్కెట్ నిర్మాణ దశలో అక్కడ చిరు వ్యాపారులు వందలాది మంది డబ్బాలు వేసుకొని డబ్బాలు వేసుకొని జీవనం గడిపేవారు. గత ప్రభుత్వం మార్కెట్ నిర్మించడానికి ఆ స్థలం తీసుకోవడంతో వారంతా రోడ్డున పడ్డారు. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలవుతున్న దశలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి స్థానిక నేతలు తీసుకోకపోవడంతో ఫైల్ కదులుతుందని చెప్పాలి. దీంతో చిరు వ్యాపారులల్లో కొంత ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశలు రేకెత్తిస్తున్నాయి.

దేశానికే రోల్ మోడల్ గా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్వెజ్ మార్కెట్ నిర్మాణమైంది. అత్యాధు నిక వసతులతో ఈ మార్కెట్ను తీర్చిదిద్ది 2018 డిసెంబర్ 11న కేసీఆర్ ప్రారంభించారు. రూ.22.85 కోట్లతో ఆరు భారీ షెడ్ల నిర్మాణం జరిగింది. ఈ షెడ్లను గాల్వెలూమ్ రూఫ్ నిర్మిం చారు. షెడ్లలో 38 పండ్లు, పువ్వుల స్టాళ్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా కూరగాయల కోసం 150, మటన్, చికెన్, దేవల కోసం 52 స్టాళ్లను నిర్మిం చారు. మరో 16 వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఒక సూపర్ మార్కెట్ సైతం నిర్మించారు. ఇక్కడ అమ్మె వస్తువులు ఎప్పుడూ తాజాగా ఉండే విధంగా కోల్డ్ స్టోరేజీను సైతం ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నది.

వేలాదిమంది ఒకేసారి క్రయవిక్రయాలు జరిపే అవకాశం ఉన్నందువల్ల ఎలాంటి శబ్దకాలుష్యం, కూరగాయలు, ఇతర పదార్థాల నుంచి ఎలాంటి చెడు వాసనలు రాకుండా షెడ్లను 35 ఫీట్ల ఎత్తులో నిర్మించారు. అదే విధంగా స్లాబ్ల నిర్మాణాలు 20 ఫీట్ల ఎత్తులో జరిగాయి. ఇందిరాపార్క్ వైపు మార్కెట్ ప్రధాన ద్వారం ఏర్పాటు చేయగా.మరో రెండు గేట్లను సైతం నిర్మించారు. ఇక్కడ వస్తువులను డంప్ చేసుకోవడానికి ప్రత్యేకంగా గజ్వేల్లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయం ఒక దారిని ఏర్పాటు చేశారు. దేశంలోనే ఆధునాతన వసతులున్నట్లుగా చెబుతున్న గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెటేకు నెలవారీగా వస్తున్న ఆదాయం అన్ని సక్రమంగా వసూలైతే కేవలం రూ5లక్షల సైచిలుకు మాత్రమే. ఈ ఆదాయం సక్రమంగా వస్తేనే మార్కెట్ నిర్వాహణ సులభతరంగా నిర్వహణ ఖర్చులు సరిపోక... కానీ పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఇక్కడ 242 స్టాళ్లు ఉన్నాయి. ఇందులో 165మాత్రమే అద్దెపై కొన సాగుతుండగా, 52 ఖాళీగా ఉన్నాయి. మరో రోడ్డులో విస్తృతంగా కమర్షియల్ ఉండగా అందులో అయిదు మాత్రమే అద్దెకు కొనసాగుతున్నాయి. మరో సూపర్ మార్కెట్ కొనసాగుతున్నది. వీటిపై నెలకు కేవలం 3.3 లక్షల ఆదాయం మాత్రమే సమకూరుతున్నది. మార్కెట్ నిర్వహణ ఖర్చులు సరిపోక ప్రతి నెలా ఆదా యానికి రూ.1.50 లక్షల వరకు అదనంగా ఇతర నిధుల నుంచి ఖర్చుచేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో లోటు బడ్జెట్ ఏర్పడుతోంది. ఆదాయం పెంచుకునే మార్గాలపై నిర్లక్ష్యం అలుముకుంది. తీరు మారితేనే ఆర్థిక పరిపుష్టి సాధించి సమీకృత స్ఫూర్తి పరిఢవిల్లనున్నది. లేని పక్షంలో ఆదాయం రానురానూ పడిపోయి మార్కెట్ ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం చేపట్టే చర్యలపైనే అందరి దృష్టి కేంద్రీకతమై ఉంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఈ మార్కెట్ కుడి, ఎడమ వెపున అంటే తాత్కాలిక బస్టాండ్ పక్కన గజ్వేల్- ప్రజ్ఞాపూర్ రోడ్డు, చాపల మార్కెట్ గల్లిలో దుకాణాలను నిర్మించుకునే అవకా శముంది. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నవవుతుందనే ఒకే ఒక్క కారణంతో అప్పట్లో దుకాణాల నిరామణాన్ని ఉపసంహరణ చేసుకున్నారు. పట్టణంలో కీలకమైన వ్యాపార ప్రాంతంగా ఉన్న ఈ రోడ్లలో ఒక్కో దుకాణం సైజును బట్టి కిరాయి. రూ. 40-60వేలకుపైనే పలుకుతోంది. ముందుబాగంలో ఎలివేషన్ దెబ్బతింటుందనే కారణంగా అక్కడ మినహాయించి రెండు పక్కలా దుకాణాల నిర్మాణానికి అప్పట్లో ప్రతిపాద నలు చేశారు. టీవైఆర్ కాంప్లెక్స్ వైపున ఉన్న దారిలో 24 రెండంతస్తుల దుకాణాలు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రోడ్డు వైపున మరో 14 సాధారణ దుకా ణాలు నిర్మించడానికి రూ.1.68కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు.. వీటి ద్వారా నెలకు రూ.లక్షలకుపైగా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ప్రభుత్వం ఆమోదం రాక ఆ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. మరోవైపు ఈ మార్కెట్లోనే కూరగాయలు, పూలు, పండ్లు, మాంసం విక్రయాలు సాగాల్సి ఉండగా.. బహిరంగంగా రోడ్లపైనే వ్యాపారాలు సాగటం కూడా మార్కెట్ ఆదాయం దెబ్బతినడానికి మరో కారణంగా చెప్పాడు.



గ్రూప్-1 పరీక్ష నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి అన్నారు. గూర్చి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలిస్ నోడల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 పరీక్ష నిర్వహణ గురించి ప్రతీ అంశం వారిగా క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. జూన్ 9న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు, జిల్లా నోడల్ ఆఫీసర్లు కేటాయించిన ఎగ్జామ్స్ సెంటర్లలో పలుమార్లు విజిట్ చేసి అన్ని సదుపాయాలు ఉండేలా చూసుకోవాలి. పరీక్ష నిర్వహణకు కావలసిన రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ ఆఫీసర్స్ మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ అందరిని సెలెక్ట్ చేసి పరీక్ష నిర్వాణకు సంబంధించి వారికి శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. పోలీస్ నోడల్ ఆఫీసర్లు పరీక్ష సెంటర్లలో చుట్టూ గట్టి బందోబస్తు మరియు ఎంపిక చేసిన స్ట్రాంగ్ నుండి ఎగ్జామ్ పేపర్లు సెంటర్లకు చేర్చడం మరియు ఎగ్జామ్ పూర్తయిన తర్వాత పరీక్ష పేపర్లు భద్రపరిచే వరకు పోలీస్ ఎస్కార్ట్ అలాగే పక్కా ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలి. ఆర్టీసీ, హెల్త్, ట్రాన్స్కో, పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో సమావేశం నిర్వహించి ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతమైన వాతావంణంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణ జరపాలని అధికారులను తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మాట్లాడుతూ..జిల్లాలో 21 సెంటర్లలో 8239 మంది అభ్యర్థులకు గ్రూప్-1 పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ నోడల్ ఆఫీసర్ అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, ఇందూరు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్కారు ఆస్పత్రిలో 'వైద్యం కొరత'

సౌకర్యాలు లేమి, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులకు తిప్పలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

'నేను రాను పోవయ్యో.. సర్కారు దవాఖానాకి' అని యెనుకట ఓ జానపదం గేయం బాగా ఫేమస్ అయింది. ఆనాటి ప్రభుత్వాస్పత్రుల తీరుకు ఆ పాట అద్దం పట్టింది. అయితే ఏండ్లు గడుస్తున్నా.. ప్రభు త్వాలు మారుతున్నా ఆసుపత్రుల తీరు మాత్రం మారట్లేదు. అదే అరకొర సౌకర్యాలు, వైద్యుల లేమితో ఇప్పటికీ కొట్టుమిట్టాడు తున్నాయి. పేద ప్రజలు వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు పోలేరు. ఏ ఆపదొచ్చినా వారికి ప్రభుత్వాస్పత్రులే దిక్కు. అలాంటి సర్కార్ దవాఖానాల్లో సౌకర్యాలు లేకపోవడంతో పేద ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతున్నది.

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని మిర్జాపూర్(బి) ప్రభుత్వ ఆస్పత్రే ఇందుకు నిదర్శనం. చుట్టు పక్కన ఉన్న ఎన్నో గ్రామాల ప్రజలు ఇక్కడికి వైద్యం కోసం వస్తుంటారు. అయితే ఈ ఆసుపత్రిలో సౌకర్యాలు సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గైనికాలజిస్ట్ సరిగ్గా ఉండకపోవడంతో గర్భిణులు నానా అవస్థలు పడుతున్నారు.30 పడకల ఆసుపత్రి అయినప్పటికీ.. సరైన సౌకర్యాలు లేవని రోగులు ఆరోపిస్తున్నారు.వైద్యం కోసం వస్తే చాలా సమయాల్లో వైద్యులు కూడా అందుబాటులో ఉండట్లేనది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి.. ఈ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు కల్పించాలని, అదే విధంగా వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



అక్రమ మట్టి తరలింపుపై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని మంగంపేట గ్రామ సర్వే నెంబర్ 26లో గల దొరవాణికుంట నుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని.. ఆ మట్టితో 24, 25 సర్వే నంబర్‌లో గల ఓ వ్యక్తికి మార్గం వేస్తున్నారని మంగంపేట గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో కూడా ఈ విషయమై ఫిర్యాదు చేసినట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మచబోయిన శ్రీకాంత్ లక్ష్మణ్ బృందం పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-జహీరాబాద్



మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని డిఎస్ జాన్ వెస్లీ అన్నారు. స్థానిక 94వ మెథడిస్ట్ జాతర క్రీడల ప్రారంభోత్సవంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనంత్ నవీన్ కుమార్‌తో కలిసి శనివారం క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తుల మధ్య పోటీలు నిర్వహించి వారికి బహుమతులను ప్రదానం చేయడం జాతర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడర్ సరీన్ జాన్, సెక్రటరీ రవికుమార్, స్పోర్ట్స్ ఇంచార్జి పాస్టర్ రాజ్ కుమార్, పాస్టర్లు, కమిటీ సభ్యులు, జోనా, సందీప్, కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

గెలుపోటములపై జోరుగా చర్చ

నవతెలంగాణ-మనూర్

ఎన్నికల పర్వం ముగిసిన నాటి నుంచి.. ఏ గ్రామంలో చూసినా అభ్యర్థుల గెలుపోటములపై జోరుగా చర్చ జరుగుతున్నది. ఎక్కడ నలుగురు గుమిగూడినా ఈ నాయకుడు గెలుస్తాడు.. ఆ నాయకుడు గెలుస్తాడంటూ జోశ్యం చెబుతున్నారు. కాగా ముఖ్యంగా స్థానిక రాజకీయ పరిస్థితులను బట్టి చూస్తే.. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉన్నదని చెబుతున్నారు. అంతేకాకుండా కొందరు ఈ గెలుపోటములపై భారీగా బెట్టింగ్‌లు కూడా వేస్తున్నట్టు సమాచారం. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్,బాన్సువాడ నియోజకవర్గాల్లో బీజేపీ,నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు ఆధిక్యం ఉంటుందని అంచనాలు వేసుకొని బెట్టింగ్‌లు కాస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరెన్ని అంచనాలు వేసినా.. ఫలితం తేలాలంటే జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే.



అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని అక్రమ నిర్మాణాలను మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా కూల్చివేశారు. కోమటి కుంటలో రెండు నిర్మాణాలను, ఆసానికుంటలో నిర్మించిన నిర్మాణాలను కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు మధ్య శనివారం కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పవన్, నవీన్, సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్‌ఈఏపీసెట్ ఫలితాల్లో రాయల్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



నవతెలంగాణ-సంగారెడ్డి

టీఎస్ ఈఏపీసెట్-2024 ఫలితాల్లో సంగారెడ్డి పట్టణానికి చెందిన రాయల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..డి.శ్రీ వైష్ణవి 1015 ర్యాంక్, ఎం.ఏ.హది 2185 ర్యాంక్, ఎండి, అజీజ్ ఫహద్ ఖాన్ 2871 ర్యాంక్, మెహ్రీన్ సుల్తానా 4904 ర్యాంక్, ఎస్.అరుణ్ కుమార్ 5646 ర్యాంక్, ముస్కన్ జహన్ 7805 ర్యాంక్, సయ్యద్ అబ్దుల్ రహీం 9070 ర్యాంక్ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఫలితాలకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే ఇలాంటి విజయాలు మరిన్ని సాధించవచ్చు అన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు గాను 2023- 24వ సంవత్సరంలో ఉత్తీర్ణులైన గిరిజన గురుకుల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిన్నారం గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో బైపీసీ, ఎంపీసీ గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన విద్యార్థులకు సూచించారు. మిగిలిన సీట్లలో ప్రవేశాలకు గాను గిరిజన సంక్షేమ ప్రాంతీయ కార్యాలయం రాజేంద్రనగర్‌లో ఈనెల 23వ తేదీన కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు.



సబ్సిడీపై జనుము విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

వర్షాకాలం పంటల కోసం రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై జనుము విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు మండల ఏవో లావణ్య తెలిపారు. న్యాల్‌కల్ డీసీఎంఎస్ కేంద్రంలో 180 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒక్కో బస్తా 40 కేజీల ఉండగా ధర రూ.1448 సబ్సిడీతో పంపిణీ చేస్తున్నామన్నారు. రేపటి(సోమవారం) నుంచి పంపిణీ చేస్తామన్నారు. అవసరమున్న రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలన్నారు.



ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-జహీరాబాద్

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్స వాల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభిషేకం, కంకుమార్చన, మహిళా సంఘం వారిచే లలిత సహస్ర నామముల పారాయణం, డోలా రోహరం మహాహారతి కార్య క్రమాలను శనివారం ఘనంగా నిర్వహించా రు. ఈ సంద ర్భంగా ఆర్యవైశ్య సంఘం సలహాదారులుగా నియమితులైన అల్లాడి వీరేశం గుప్తా, మంకాల్ సుభాష్, బండమీది రాము లను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ దాతలు బెజుగం సత్యనారాయణ, కొబ్బాజి, సుభాష్ లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బెజుగం రాజ్‌గోపాల్, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, కోశా ధికారి క్రిష్ణ, ఉపాధ్యక్షులు బాల్ చందర్, శ్రీని వాస్, పాండ య్య, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కల్పన, పద్మ, యువ జనసంఘం అధ్యక్షకార్యదర్శులు, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- **వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ ఎం.మహేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-సంగారెడ్డి



జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ నుంచి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై ఇతర సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా ఈ వీడియో సమావేశంలో సంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మెన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్-1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్‌లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్ లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే మహిళా, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలని.. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒకరోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలన్నారు. బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9-00 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థతుల్లో 10-00 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండబోదన్నారు. అభ్యర్థులు తమ అడ్మిట్‌కార్డుతో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతీ అంశం సీసీ కెమెరాలు రికార్డు అయ్యేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్‌లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డుల్లో నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నపత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉండాలని, ప్రశ్న పత్రాల, ఓ.ఎం.ఆర్ షీట్‌లో భద్రతకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. జిల్లాలో 9672 మంది అభ్యర్థుల కోసం 37 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ పరమేష్, పరీక్షల విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మెన్‌గా ఆదిత్య రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా యూత్ కాంగ్రెస్ కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మెన్ డాక్టర్ పటోళ్ల ఆదిత్యరెడ్డి అన్నారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు నరసింహారెడ్డి మనుమడైన పటాన్‌చెరుకు చెందిన డాక్టర్ ఆదిత్య రెడ్డి హైదరాబాద్‌లో ప్రముఖ ఆసుపత్రిలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి శివసేనారెడ్డి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పటాన్‌చెరులో డాక్టర్ ఆదిత్యారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ప్రజల దగ్గరికి తీసుకుపోవడానికి మరింతగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జయప్రకాష్‌రెడ్డి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులునర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే ఆతిక్, ధీరజ్‌రెడ్డి, శ్రవంత్‌రెడ్డి, ముజాహేద్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో జాప్యంపై ఏఈఓను నిలదీసిన రైతులు

సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయిన అధికారి..

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ మునిరా బేగం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయితే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేద రైతుల ధాన్యాన్ని తూకం వేయట్లేదని ఏఈఓ దృష్టికి రైతులు తీసుకువచ్చారు. మాముళ్లు ఇచ్చిన భూస్వాముల ధాన్యాన్నే ముందుగా తూకం వేస్తున్నారని మండిపడ్డారు. 20 రోజులకు పైబడి తాము కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నప్పటికీ తూకం ఎందుకు వేయట్లేదని ఏఈఓను నిలదీశారు. దాంతో రైతుల సమాధానం చెప్పలేక ఏఈఓ అక్కడినుంచి వెళ్లిపోయారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. ప్రతీనెలా వేతనం తీసుకుంటున్న అధికారులు.. రైతులను ఎందుకు పట్టించుకోవట్లేదని ప్రశ్నించారు. ఆరుగాలం కష్టపడి పండించి కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువస్తే.. నిర్వాహకుల నిర్లక్ష్యంతో వర్షార్పణం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకంటే వెనకాల వచ్చిన భూస్వాముల వడ్లను ముందుకు కాంటాకు వేసి.. తమ ధాన్యానికి మాత్రం మ్యాచర్ రాలేదంటూ నిర్లక్ష్యం చెబుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా.. నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని.. లేనియెడల రైతులమంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

జాతరలతో సోదరభావం పెరుగుతుంది



నవతెలంగాణ-జహీరాబాద్

జాతరలతో సోదరభావం పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జరిగిన మెథడిస్ట్ 94వ క్రైస్తవ ఉజ్జీవ సభల జాతరలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ యన్. గిరిధర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాటాడుతూ.. ఎండాకాలంలోపరిస్థితులను బట్టిఈ జాతర కార్యక్రమాలను నిర్వహిస్తారని..దాంతో ఎంతోమందికి ఉపాధితో పాటు రకరకాల లాభాలు చేకూరుతాయన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారన్నారు. వారందరికీ నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ జాన్ వెస్లీ ,జిల్లా నాయకులు సరీన్ జాన్, జిల్లా కార్యదర్శి వైఎస్ రవికుమార్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నవీన్, శేఖర్, శుక్లవర్ధన్ రెడ్డి, నతనేయల్, పట్లోళ్ళ నాగిరెడ్డి, కిరణ్ గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, నర్సింహా యాదవ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌ఈఏపీసెట్-2024 ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ అక్షయ కళాశాల



నవతెలంగాణ-సంగారెడ్డి

శనివారం ప్రకటించిన టీఎస్ ఈఏపీసెట్ 2024 ఫలితాల్లో సంగారెడ్డికి చెందిన శ్రీ అక్షయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ర్యాంకులు సాధించా రని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఇంజ నీరింగ్ విభాగంలో కే.వంశీకృష్ణ 2086వ ర్యాంకు, అగ్రికల్చర్ విభా గంలో పూజిత 2383తో రాష్ట్ర స్థా యిలో మంచి ప్రతిభ కనబర్చారన్నారు. ఇంజనీరింగ్ విభాగాలో జి.వివేక్ 4230 వ ర్యాంక్, నిమ్మి జేమ్స్ 9568 వ ర్యాంక్, లేనా మరియా థామస్ 10540 ర్యాంక్ సాధించినట్టు తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో సిహెచ్ హరిణి రాష్ట్రస్థాయి 5905 ర్యాంకు సాధించిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కళాశాల కరస్పాండెంట్ బీరప్ప డైరెక్టర్లు భానుచందర్‌రెడ్డి, రాజుగౌడ్, సుధాకర్ జోషి, అధ్యాపక బృందం ఉన్నారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

నవతెలంగాణ-సంగారెడ్డి



గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులకు అపార నష్టం జరిగిందని.. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తూ.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గాలి దుమారానికి తీవ్రంగా పంట నష్టం జరిగిందన్నారు. మామిడి కాయలు రాలిపోయాయని.. ఇతర పంటలు నేలకొరిగాయన్నారు. పట్టణంలో గాలి దుమారానికి చెట్లు నేలకొరిగాయన్నారు. రోడ్లపై వరద నీటితో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించి పోయిందన్నారు. కలెక్టర్ గానీ, అధికారులు గానీ క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి వస్తే.. మంత్రులు, కలెక్టర్లంతా ప్రజలతోనే ఉండి సమస్యలు పరిష్కరించిన విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల దృష్ట్యా వెంటనే అధికారులు గ్రామాల్లో పర్యటించి, రైతులకు తక్షణ సాయం అందించాలిని డిమాండ్ చేశారు.

జూన్ 8న లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర

నవతెలంగాణ-సంగారెడ్డి



జూన్ 8న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. రాజీ మార్గమే రాజా మార్గం అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీ మార్గం ద్వారా కక్షిదారులిద్దరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఒకరు గెలవడం.. ఒకరు ఓడిపోవడం ఉండదన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించుకున్న కేసులు పై కోర్టుకు వెళ్లడానికి వీలు ఉండదన్నారు. మార్చ్‌లో జరిగిన లోక్‌అదాలత్‌లో 16370 కేసులు పరిష్కారం అయ్యా యన్నారు. ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగ చేసుకోవాలని కోరారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో బ్యాంక్, చిట్ఫండ్, ఇన్సూరెన్స్ అధికారులు, స్టాండింగ్ కౌన్సిల్‌తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రిమినల్ కాంపౌండ్ డబల్ కేసులు, బ్యాంక్ రికవరీ, సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ నష్టపరిహార కేసులు, 138 ఎన్ ఐ యాక్ట్ కేసులు, ఫ్రీ లిటిగేషన్ కేసులు రాజీ మార్గాన కేసులు పరిష్కారం చేస్తామన్నారు. పోలీస్ అధికారులు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరించి కక్షి దారులకు సత్వర న్యాయం అందించాలన్నారు. ఇన్సూరెన్స్ అధికారులు, స్టాండింగ్ కౌన్సిల్ మోటార్ వెహికల్ ప్రమాద నష్టపరిహారం కేసులు పరిష్కరించి కక్షిదారులకు ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇప్పించాల న్నారు. బ్యాంక్ అధికారులు మొండి బకాయిలు రికవరీ లోన్స్ ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్జిలు కే. జయంతి, డా.పి.కృష్టార్జున, జి.సునీత రవీంద్రరెడ్డి, ఎం.లావణ్య, ఎం.రాధాకృష్ణ చౌహన్, లక్ష్మణ్ చారి, తేజశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్, సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య, బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, లీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, జ్ఞానోబా, బాల్‌రెడ్డి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మారేపల్లిలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు చింతసాయి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడువిట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
ఆదివారం | 19 మే 2024 | www.navatelangana.com

ఘనంగా సామూహిక కుంకుమార్చనలు.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

వాసవి మాత కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేటలో శనివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చనలు సామూహికంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు రాగం అర్చన మాట్లాడుతూ అహింసా మార్గమే మానవులకు శ్రేయస్కరమని ప్రాణం కన్నా మానమేమిన్నా అని ఆత్మార్పణ చేసి చరిత్రలో తొలి త్యాగశీలిగా ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత అన్నారు. శ్రీ వాసవి మాత జన్మస్థలమైన పెనుగొండ వాసవి మాతను పవిత్రంగా భావిస్తూ దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రునికి పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని బి. కొండాపూర్ గ్రామానికి చెందిన పాలేటి ఏసు ప్రమాద వైశ్యత్తు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఏసు సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజీరెడ్డి శనివారం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలేటి ఏసును పరామర్శించారు. వైద్యులను సంప్రదించి వివరలు అడిగి తెలుసుకుని, అతనికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. వీరి వెంటే సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి ఉన్నారు. నేను ఉన్న అంటూ అతనికి భరోసా కల్పించారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నిజాంపేట

అప్పుల బాధ తో ఉరివేసు కొని ఆత్మ హత్య చేసుకున్న యువ రైతు మండల కేంద్రాని కి చెందిన గేరి గంటి ఎల్లయ్య కుటుం బా న్ని శనివారం మండల జెట్పీడీసీ పంజా విజయ్ కుమార్ పరామర్శిం చారు. అలాగే కల్వ కుంట గ్రామానికి చెందిన జానపద కళాకారుడు వల్లపు స్వామి తండ్రి అనారోగ్యం తో మరణించగా ఇరువురి కుటుం బాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు జాల పోచయ్య, సిద్ధిరాంరెడ్డి, పంజా బాబు, రాజు రెడ్డి, గేరిగంటి బాబు, నీలం తిరుపతి, మిర్ధొడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మంగారి కళ్యాణానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నిజాంపేట

బ్రహ్మంగారి కళ్యాణానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తన అనుచరుల ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంజా బాబు, జీపి స్వామి, గేరిగంటి బాబు, బండారి స్వామి, సిద్ధి రామ్ రెడ్డి, రాజిరెడ్డి, కమ్మర్ రామస్వామి, బాల్ నరసయ్య, వడ్ల నాగరాజు, దండు మహేష్, శంకర్ పాల్గొన్నారు.

ఈ నెల 24 న పాలిసెట్ ప్రవేశ పరీక్ష..

- మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సువర్ణలత

నవతెలంగాణ-మెదక్

పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షను ఈనెల 24న నిర్వహించనున్నట్లు మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సువర్ణలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష కొనసాగనున్నట్లు తెలిపారు. మెదక్ ప్రభుత్వ బాలికల పాఠశాల బ్రాహ్మణవాడ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హౌసింగ్ బోర్డ్ కాలనీ, సిద్ధార్థ ఆదర్శ జూనియర్ కళాశాల బ్రాహ్మణవాడ, సిద్ధార్థ మోడల్ హై స్కూల్ వెంకట్రావు నగర్ లలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాలీసెట్ 2024 ప్రవేశపరీక్షకు విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.



సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి స్వేతాకుమారి

నవతెలంగాణ-కొల్చారం

సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వేతా కుమారి అన్నారు. శనివా రం మండల కేంద్రమైన కొల్చారంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో కౌడిపల్లి ఏడిఏ పుణ్యావతితో కలిసి సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలను రైతులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందజేసే సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీలుగ 30 కిలోల బస్తా రూ.1116, జనుము 40 కిలోల బస్తా రూ.1448 లకు లభిస్తుందని తెలిపారు. అవసరమైన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు ఆధార్ కార్డుతో వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినిత భవానీ, రైతులు గోవర్ధన్, అరిగె కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బ్రహ్మంగారి గోవిందమ్మల కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

బ్రహ్మంగారి గోవిందమ్మల కళ్యాణం శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని విశ్వకర్మ కులస్తులు తెలిపారు వారు బ్రహ్మంగారి తరపున మాజీ సర్పంచ్ వడ్ల తిరుమలయ్య కళావతి, గోవిందమ్మ తరపున కమ్మరి సూర్యచంద్రం మంజులలు కలిసి పెళ్లి నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వకర్మ కులస్తులు మాట్లాడుతూ కాలజ్ఞాన సృష్టికర్తయగు బ్రహ్మంగారి గోవిందమ్మల పెళ్లి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి రాత్రి వేళలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్సింహ్మాచారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారులు రామస్వామి, ఎల్లం, సలహాదారులు వడ్ల బాలరాజ్, సూర్యచంద్రం, బాల్ నరసయ్య, రవి, వడ్ల తిరుమలయ్య, కళావతి, పద్మ, బాల శ్రీ, శ్రీనివాస్, వివేక్, కె ఆర్ సి, దీకొండ రమేష్, తమ్మలి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం స్యాల్ తాండ వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి మండల పరిధిలోని శమ్నాపూర్ గ్రామానికి చెందిన సత్తయ్య 55 చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి చెందిన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అంత్యక్రియలకు రూ.5 వేలు ఆర్థిక సహాయం నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా 33 కెవి కరెంటు వైర్లు

- నిజాంపేటలో ఇండ్ల మీద ఉండడంతో భయం
- పట్టించుకోని విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో 33 కెవి విద్యుత్ వైర్లు ఇండ్ల పై నుండి లైను వెళ్తుతుంది. దాదాపు 60 సంవత్సరాల క్రితం 33 కెవి విద్యుత్ వైర్లు నిజాంపేట గ్రామంలోని ఇండ్లపై నుండి లైన్ వేశారు. అవసరాల రిత్య గ్రామ అభివృద్ధి జరుగుతున్న తరుణంలో గ్రామంలోని నడి ఊర్లో నుండి ఇళ్లపై నుండి విద్యుత్తు లైన్లు ఉన్నాయి. 33 కెవి లైన్ గాలి దుమారాలకు వైర్లు తెగిపోతే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డు డివైడర్ వెంబడి నూతనంగా కరెంటు పోల్స్ వేసి లైన్ బిగించినట్లైతే ఎలాంటి ప్రాణ నష్టంగాని అపాయం కానీ జరగదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇండ్లపై నుండి వెళ్తున్న 33 కెవి లైన్‌ను తొలగించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. విద్యుత్ ఏఈ గణేష్ ను వివరణ కోరగా ఇండ్లపై నుండి 33 కెవి కరెంటు లైన్ ఉన్న మాట వాస్తవమేనని ఇట్టి విషయం పై అధికారులకు తెలియజేస్తానన్నారు.

సెనగపల్లి ఎల్లయ్య
నిజాంపేట గ్రామ వాసి

మా యొక్క ఇల్లు పైనుండి వైర్లు వెళ్తున్నందున మాకు చాలా ప్రమాదకరంగా ఉన్నది గాలి దుమారానికి ఎప్పుడూ వైర్లు తెగిపోతేయో అంటూ బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నాం. దాదాపు 60 సంవత్సరాల క్రితం వేయడం



జరిగిందని దినదినము గ్రామం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నడి గ్రామంలో నుండి వైరు ఉన్నందున గ్రామస్తులందరికీ అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇండ్లలో నుండి 33 కెవి లైన్‌ను తొలగించి నేషనల్ హైవే రోడ్డు వెంబడి వేయాలి. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి 33 కెవి లైవ్ తొలగించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలి

- ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

పిఎస్‌యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్‌కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్‌కు బదులు టిజిగా మార్చాలని ఆదేశించారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని సూచించారు. లెటర్ ప్యాడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటి పై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్‌కు బదులుగా టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యల పై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

పరిపాలన గాలి కొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పిడుగులు పడినా... ధాన్యం తడిసినా భరోసా ఇచ్చేవారు లేరు
- రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కనిపిస్తుంది
- అకాల వర్షం పడుతుంటే కనిపించని మెదక్ ఎమ్మెల్యే
- ఫ్రీ బస్సు అని చెప్పి 9 రూట్లలో బస్సులు బంద్
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

ప్రజలకు, రైతులకు భరోసా కల్పించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన గాలికొదిలేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిపారు. అకాల వర్షాలకు పిడుగులు పడినా, ధాన్యం తడిసినా రైతులకు భరోసా ఇచ్చేవారు కరువయ్యారని తెలిపారు. వానాకాలం పంటకు రైతులు తుకాలు పోసుకునే సమయం ఆసన్నమైనా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ధాన్యం కొనుగోళ్లు కేవలం 50 శాతం మాత్రమే జరిగాయని తెలిపారు. దీంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షాలకు తడుస్తున్నాయని తెలిపారు. ఆదేవిధంగా పిడుగు పాటుతో గొర్రెలు మేకలు చనిపోతున్నాయని తెలిపారు. గాలివానకు నేలకొరిగిన చెట్లు, స్తంభాలను తొలగించే వారు లేకుండా పోయారని, కనీసం రోడ్ల మీద పడిన చెత్తను తీసే పరిస్థితులు లేకుండా పోయాయని తెలిపారు. ఇలాంటి ఆపత్కాల పరిస్థితుల్లో ప్రజలకు, రైతులకు మేమున్నామంటూ భరోసానిచ్చే దిక్కు లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వంలో సీఎం చెప్పేది మంత్రులకు తెలుస్తలేదని, మంత్రులు చెప్పేది ఎమ్మెల్యేలకు తెలుస్తలేదని విమర్శించారు. వర్షాలతో రైతులు సమస్యలతో బాధపడుతుంటే మెదక్ ఎమ్మెల్యే మాత్రం ఎక్కడా కనిపించడం లేదన్నారు. మెదక్ ఎమ్మెల్యే ప్రతిపక్షాలను తిట్టడం బంద్ చేసి అభివృద్ధి పై దృష్టి పెట్టి, నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని హితవుపలికారు. ఎన్నికలకు ముందు రైతు పండించిన పంటకు రూ.500 బోనస్ ఇస్తా అని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని చెప్పి మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఫ్రీ బస్సు అని చెప్పి మెదక్ నియోజకవర్గంలో తొమ్మిది రూట్లలో బస్సులను బంద్ చేశారన్నారు. మహాలక్ష్మి స్కీం అని చెప్పి మంటలో కలిపేశారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం వలన లారీలు రాక జిల్లాలోని రామతీర్థం, మనోహరబాద్, సర్దన, తూప్రాన్ తదితర ప్రాంతాల్లో ధాన్యం రాశులు కుప్పలుగా పేరుకు పోయాయని మండిపడ్డారు. దవాఖానాల పాడయ్యాయని, హెల్త్ మూలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పరిపాలన సరిగ్గా లేక డిపార్ట్మెంట్లను పట్టించుకునే నాథులు లేరన్నారు. తడిసిన ధాన్యాన్ని కొంటామని రైతులకు, పిడుగుపాటుతో గొర్రెలు చనిపోతే పెంపకం దారులకు భరోసా కల్పించేవారు లేకుండా పోయారన్నారు. మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో వద్ద పేరుకుపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును ఫోన్ ద్వారా కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మెదక్, హవేళీఘనపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు యం. అంజగౌడ్, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి కిషోర్, జయరాజ్, నాయకులు సలాం, ప్రభురెడ్డి, కిషన్ గౌడ్, బట్టి ఉదయ్, ఎలక్షన్ రెడ్డి, కిష్టయ్య, ఇస్మాయిల్, బద్రి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తం బీడి కంపనీ యాజమాన్యం కార్మికులను నిలువు దోపిడీ.

- తెలంగాణ బీడి కామ్ గార్ పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు లక్ష్మన్



నవతెలంగాణ- చేగుంట

ఉత్తం బీడి కంపనీ యాజమాన్యం బీడి కార్మికులను నిలువు దోపిడి చేస్తుందని తెలంగాణ బీడి కామ్ గార్ పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు లక్ష్మన్, సలహాదారు అనుముల గంగాధర్ మండిపడ్డారు. మండలకేంద్రమైన చేగుంటలో శనివారం వారు మాట్లాడుతూ రామాయంపేటలో గత 15 సంవత్సరాల క్రితం ఉత్తం బీడీ కంపనీ ఏర్పాటు చేసి సుమారుగా 60 బ్రాంచిలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో బ్రాంచిలో 60 నుంచి 70 మంది బీడి కార్మికులు పని చేస్తున్నారన్నారు. ఈ యాజమాన్యం నెలసరి పని చేసిన కార్మికులకు 15 రోజుల పిఎఫ్ కట్ చేసి మిగితా 15 రోజులు నాన్ పిఎఫ్ కార్మికులుగా పని చేయుంచు కుంటున్నారని, 15 రోజుల పిఎఫ్ కట్టకుండా గత 15 సంవత్సరాలుగా ఈ రకమైన దోపిడి జరుగుతుందని, దీని వలన కార్మికులకు సుమారుగా రూ. 50కోట్ల నష్టం జరిగినట్లు, కార్మికులకు మోసం జరుగుతున్న విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోవడంలేదని, దీంతో పాటు ప్రతి బ్రాంచి నందు 20 నుంచి 30 మంది నాన్ పిఎఫ్ కార్మికులు పనిచేస్తున్నారని, వీరిని సంవత్సరాల తరబడి పర్మనెంట్ చేయక పోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధి కోల్పోవడము జరుగుతుందన్నారు. అనుమతితో ఉన్న ఒక్క బ్రాంచికి మూడు, నాలుగు గ్రామాలలో ఫారెస్టు, సంట్రల్ ఎక్స్ జ్ అధికారుల అనుమతులు లేకుండ, ఆకు, తంబాకు, ముడి సరుకును సరఫరా చేస్తూ ప్రభుత్వాని మోసం చేస్తున్నారని, కార్మికులకు వేయ్యి బీడిలకు 650 గ్రాముల ఆకు ఇస్తే 4 వందల బీడిలకు సరిపోవడం లేదని, దీనితో కోటి రూపాయల వరకు ఆకు నష్ట పోయినట్లు, 15 సంవత్సరాలు బీడిలు చేస్తే కార్మికులకు రాజినామ పెట్టిన తరువాత రిటైర్డ్ సర్వీస్ను ఇవ్వకుండ మోసం చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్మికులను, ఎక్సైజ్ పన్ను కట్టకుండ మోసం చేస్తున్న కంపనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, 15 రోజులుగా పని చేసినట్లు నమోదు కావడంతో వీరికి పెన్షన్ రాకుండ పోతుందన్నారు. ఇట్టి విఆషయమై జిల్లా కలెక్టర్తో పాటు సంబంధిత ఫ్లలుశాఖాల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, యాజమాన్యం స్పందించి కార్మికులకు న్యాయ పరంగా సమస్యలను పరిష్కారించని యోడల కంపినీ ఎదుట రిలే నిరహార దీక్షలు, ధర్నాలు చేపడుతామని దీనికి కంపనీ వారు పూర్తీ బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

సాయి కృష్ణ హాస్పిటల్‌లో వైద్యాధికారుల విచారణ

- అర్హత లేని వ్యక్తి ల్యాబ్ టెస్ట్ చేయడం వల్ల పొరపాటు
- ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన వైద్య బృందం
- పూర్తి వివరాల నివేదిక, పై అధికారులకు పంపిస్తాం

నవతెలంగాణ-రామాయంపేట

రోగులను హడలెత్తిస్తున్న సాయి కృష్ణ హాస్పిటల్ శీర్షిక నవతెలంగాణలో వచ్చిన కథనానికి జిల్లా వైద్యాధికారులు స్పందించారు. సాయి కృష్ణ హాస్పిటల్‌లో హెచ్చి ఎస్ ఎజి పాజిటివ్ ఉందని నిర్ధారణ చేయగా, రామాయపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెగిటివ్ గా నిర్ధారించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై శనివారం వైద్య బృందం సాయి కృష్ణ హాస్పిటల్ ను సందర్శించారు. ఆస్పత్రిలో డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విచారణ జరిపిన వైద్య బృందం అధికారి డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ ట్రైనింగ్ లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ టెస్ట్ చేయడం వల్ల ఈ పొరపాటు జరిగిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు ఆమె తెలిపారు. సేకరించిన వివరాల పూర్తి నివేదిక జిల్లా అధికారులకు అందిస్తామని ఆమె తెలిపారు. తదుపరి చర్యలు జిల్లా అధికారులు తీసుకుంటారని ఆమె వివరించారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించ వద్దు
- టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు సంబంధించిన ఏర్పాట్ల పై శనివారం జిల్లా కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు డీసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మెదక్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీ ఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్ పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్న పత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా నిర్వహించే పరీక్షల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు టిపిఎస్సి ద్వారా నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. మెదక్ జిల్లాలో 10 కేంద్రాల్లో దాదాపు 4000 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించాలని సూచించారు. ప్రతి కేంద్రం సీసీ కెమెరా నిఘాలో ఉంటుందన్నారు. ఈ సారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రతి కేంద్రంలో ఇద్దరు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ ఉండాలని, వికలాంగుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ పాల్గొన్నారు.

దుబ్బుల కొలుపు కళాకారులను ఆదుకోవాలి

- గుర్తింపు కార్డులు, పింఛన్, సంక్షేమ పథకాలు ఇవ్వాలి
- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ



నవతెలంగాణ-పాపన్నపేట

దుబ్బుల కొలుపు కళాకారులను ఆదుకోవాలని రాష్ట్ర సీపీఎం కార్యవర్గ సభ్యులు దుబ్బుల కొలుపు కళాకారుల సలహాదారుడు దుబ్బుల కొలుపు కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు కళాకారుల పింఛన్, సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకోవాలని ఏడుపాయల్లో దుర్గమ్మ సన్నిధిలో దుబ్బులోళ్ల మహా కొలుపు కళాకారులు నిరసన. లేల్లేల బాలకృష్ణ సిపిఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు. ఉత్తర తెలంగాణలో దుబ్బుల కొలుపు వృత్తి చేస్తూ తరతరాలుగా ప్రధాన జీవనాధారంగా 5వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, వీరందరికీ తెలంగాణ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం భాష సాంస్కృతిక శాఖ డిపార్ట్మెంట్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలి, కళాకారుల పింఛన్ ఇవ్వాలని, వివిధ సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణలో పెద్దేవుని (దుర్గమ్మతల్లి) పండుగలు చేయడం దుబ్బులోళ్ల ప్రత్యేకత తాతల ముత్తాతల నుంచి ఈ వృత్తి చేస్తున్న దుబ్బుల పూజారులకు ఈ సమాజంలో గుర్తింపు ఉన్నది. కానీ ప్రభుత్వ సాంస్కృతిక శాఖలో ఈ పెద్దగా వృత్తికి గుర్తింపు లేదు. ఇప్పటి వరకు ప్రభుత్వాల నుంచి ఎలాంటి సహాయ సహకారం అందలేదు, దుబ్బుల కొలుపు కళాకారులు వెనుకబడిన బీసీ కులాల జాబితా కడుపేదరికంలో నిరక్షరాస్యులుగా ఉండటం వలన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వీరి బాధలు, కష్టాలు తీసుకు రాలేకపోయారు. గతంలో సంస్కృతి కళలు, గ్రామ పండుగలు వీరు చేసిన అనేక సందర్భాలలో మంత్రులు, ఎం.ఎల్.ఎలు, కార్యక్రమాలలో పాల్గొని సాంస్కృతిక శాఖ నుండి గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని హామీలు ఇచ్చారు. కానీ నేటికీ ఎవరికి గుర్తింపు కార్డు చాలా బాధాకరమని, వెంటనే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ గవర్నమెంట్ వీడికి గుర్తింపు కార్డులు ఇచ్చి కళాకారుల పించింది ఎవరని మరోసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి మాట్లాడారు. దుబ్బుల కొలుపు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జునగరి దుర్గయ్య ప్రధాన కార్యదర్శి బోయిరి శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వాహన అధ్యక్షులు జునగరి గణేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పురాతన కళలో మా కళ దుబ్బుల కొలుపు వృత్తిని గుర్తించి మా ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని.

ఏడుపాయల వనదుర్గమ్మ దేవాలయంకు తర తెలంగాణ రాష్ట్రం నుండి వందలాదిమంది దుబ్బుల కొరకు కళాకారులు వృత్తి వస్త్రాలు పరికరాలతో, దుబ్బులు కొమ్ములు దుర్గమ్మ, పోతరాజుల వేషాలలతో దుబ్బుల దరువులతో నృత్యాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించి, ఏడుపాయల దుర్గమ్మ టెంపుల్ ఆవరణలో మహా కొలుపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర కోశాధికారి బోగిరి సదానంద్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనగారి లక్ష్మణ్, సౌతాకారి సంపత్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గిరుగుల సమ్మయ్య సౌతాకారి రవీందర్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బామిని రాజ్ కుమార్ భామండ్లపల్లి నాందేవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జునగరి నారాయణ, జునగరి రాజ్ కుమార్, పాల్గొన్నారు.

1. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దుబ్బుల కొలువు వృత్తి కళను తెలంగాణ సంస్కృతిక శాఖలో గుర్తించాలి.
2. తెలంగాణ సంస్కృతిక శాఖ ద్వారా దుబ్బుల కొలువు వృత్తి కళను తెలంగాణ సంస్కృతిక కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
3. కళాకారుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ఖర్చు చేయాలి,
4. జిల్లా నైపుణ్యం పెంచుకొనేందుకు శిక్షణ శిబిరాలను ప్రభుత్వమే నిర్వహించాలి.
5. ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రచారంలో దుబ్బుల కళాకారులకు సంస్కృతిక శాఖల ద్వారా అవకాశమివ్వాలి.
6. ప్రమాదంలో చనిపోయిన వారికి 10 లక్షల రూపాయల చొప్పున ఎక్స్రేషియో చెల్లించాలి. ఉచిత భీమా సౌకర్యం కల్పించాలి.
7. వాయిద్యా పరికరాలు, దుస్తులు, ఆభరణాలు, గజ్జెలు, డోళ్ళు ఉచితంగా అందించాలి.
8. కళాకారుల కుటుంబానికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, 3 ఎకరాల భూమి ఇవ్వాలి.
9. ప్రతి దుబ్బుల 10. ప్రతి నెల కళాకారులకు పూర్తి సబ్సిడీతో ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందించాలి. కళాకారులందరికి ఫించను రూ.5000 రూపాయలు ఇవ్వాలి.
11. కళాకారులకు రవాణా పరమైన ఇబ్బందులను పరిష్కరించి, రాయితీలు ఇవ్వాలి.
12. దేవాలయాల్లో దుబ్బుల కళాకారులకు గ్రామీణ పూజారుగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు...

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలి

- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ- గజ్వేల్

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డి బిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. శనివారం గజ్వేల్ మండల్ జాలిగాం, బయ్యారం వివిధ పలు గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ప్రభుత్వం రైస్ మిల్లలతో మాట్లాడి వెంటనే కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తరలించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలు కష్టపడితే చేతికి చిక్కిన పంట గత రెండు,మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షానికి తడిసి ముద్దయిందన్నారు. పెట్టుబడికి అప్పులు చేసి పంట పండిస్తే అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు.తడిసిన ధాన్యం ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.తడిసిన ధాన్యం, ఎర్రబండ గింజ కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు.

యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

- ఎస్ ఈ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటఫ ప్రజల నిత్య అవసరమైన విద్యుత్తును సరఫరా చేయడంలో నిత్యం పని ఒత్తిడిలో ఉండే విద్యుత్ ఉద్యోగుల కోసం హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారు ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం సిద్దిపేటలో ఎస్ ఈ కార్యా లయంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, సిబ్బందికి కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పల్మోనోలజీ స్క్రీనింగ్ తో పాటు, బీపీ చెక్ అప్, బ్లడ్ షుగర్, ఈసీజీ, టు డిఇగో, బోనే మినరల్ డెన్సిటీ, పి ఎఫ్ టి టెస్టులను నిర్వహించినట్లు తెలిపారు. సుమారుగా 200 మంది వరకు పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. డాక్టర్ సత్య సుధీష్, డాక్టర్ సోమేశ్ మంజునాథ్, డాక్టర్ అమర్, వినయ్ కుమార్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రాధికలు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ లు శ్రీనాథ్ మహేష్, ఏడిఈలు గంగాధర్ సంతోష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో వేసవి సందడి

- కేరింతలు పెడుతున్న చిన్నారులు

నవతెలంగాణ-గజ్వేల్

పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో గజ్వేల్ పట్టణంలో పార్కుల్లో చిన్నారులు, పెద్దలు సందడి చేస్తున్నారు. తల్లిదండ్రులతో సాయంత్రం పూట రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్ లో విద్యార్థిని విద్యార్థులు కేరింతలు వేస్తున్నారు. వేసవి కాలంలో పార్కులలో ప్రజల సందడి పెరిగింది. అంతేకాకుండా హౌసింగ్ బోర్డ్ లో ఉన్న పార్కు ప్రారంభించకపోవడంతో ఆ ప్రాంతం లో ఉన్న ప్రజలు హెర్బల్ పార్క్ వెళ్లడం నోచుకోవడం లేదు. కేవలం అర్బన్ పార్క్, రాజీవ్ పార్కు లో ఉండటంతో అప్పుడప్పుడు పాండవుల చెరువు కు ప్రజలు వెళ్తున్నారు. అక్కడ కూడా పెద్దలు చిన్నవారు సందడి చేస్తున్నారు.

గజ్వేల్ పట్టణంలో అందరిని కనువిందు చేసేలా రాజీవ్ పార్కును తీర్చిదిద్దారు. నిత్యం ప్రజలు, చిన్నారులతో పార్కు కళకళలాడుతుంది. గజ్వేల్ పట్టణ ప్రజలకు రాజిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న

పార్కు కు అన్ని సౌకర్యాలు ఉండాలని ఉద్దేశంతో ఈ పార్కును ఏర్పాటు చేయగా విజయవంతంగా కొనసాగింది. 2014లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కావడం గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి కెసిఆర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి గజ్వేల్ లో పర్యటించిన సందర్భంలో పార్కులు మరింతగా పునరుద్ధించాలని ఆదేశించారు. పార్కు చిన్నగా ఉందని పక్కకు ఉన్న స్థలాన్ని మరింతగా తీసుకొని పార్క్ పెంచాలని సూచించడంతో అప్పటి స్పెషల్ అధికారి హనుమంతరావు పాత పార్కు తొలగించి కొత్త పార్కు 2016 లో శంకుస్థాపన చేశారు. పార్కు మరిన్ని నిధులు కేటాయించి పునరుద్ధం జరిపి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చివరి దశలో ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏకైక పార్కుగా రాజీవ్ పార్క్ మాత్రమే ఉంది. ప్రస్తుతం పార్కు అందుబాటులో రావడం వల్ల స్థానిక ప్రజలు ఉదయం సాయంత్రం పార్కు వెళ్లి కాలక్షేపాలు చేస్తున్నారు.













అన్ని వసతులు పూర్తి కాలేదు

గతంలో పార్కులో బేకరీ, టీ ఉండేది కానీ ప్రస్తుతం వాటిని ఇంకా అందుబాటులో తీసుకురాలేదు. చిన్న చిన్న ఫంక్షన్లకు ఏర్పాటు చేసుకునేలా పార్కులో నిర్మాణం చేశారు. పుట్టినరోజు, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలకు ఏర్పాటు చేసుకున్నందుకు వేదికను ఏర్పాటు చేశారు. పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో వారిని భారీగా ఆకట్టుకుంటుంది. మానవ చేతుల రూపంలో చాలా చోట్ల వేదికలు ఏర్పాటు చేశారు. జింకలు పలుచోట్ల ఏర్పాటు చేయడం వల్ల పార్కు ఆకర్షణ అందంగా అందరిని ఆకట్టుకుంటుంది. చిన్నలు పెద్దలు కూర్చునేలా అక్కడ కుర్చీలు బెంచీలను ఏర్పాటు చేశారు. పార్క్ మొత్తం ఆకుపచ్చ గ్రాస్ ఏర్పాటు చేయడం వివిధ రకాల చెట్లను మొక్కలు నాటి మున్సిపల్ సిబ్బంది నిత్యం శుభ్రంగా ఉంచుతున్నారు. వాటర్ ఫైర్ ను ఏర్పాటు చేశారు. వాటర్ ఫైర్ పలువురి ఆకట్టుకుంటుంది. గతంలో కూడా 50 లక్షలరూపాయలు వెచ్చించి పార్కులు రూపుదిద్దుగా ప్రస్తుతం 50 లక్షలతో పార్కును పూర్తి చేశారు. మరికొంత పనులు ఉన్నప్పటికీ ప్రజలు నిత్యం సందర్శన కనివించడంతో పార్కుగా ఉన్నది. మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ సమీపంలో 175 ఎకరాల్లో అర్బన్ పార్క్ నిర్వహించినప్పటికీ పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల ప్రత్యేక వాహనాల ఉన్నవారు మాత్రమే ద్వారా అక్కడికి వెళ్ళవలసి వస్తుంది. దీంతో గజ్వేల్ పట్టణంలో ఉన్న పార్కు ప్రజల సందర్శన ఎక్కువవుతుంది.

ఇంకా టికెట్ ఖరారు చేయలేదు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో 50 వేల జనాభా తోపాటు వివిధ ప్రాంతాల నుండి మరో 50 వేల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తారు. కాలక్షేపం చేయాలంటే ఒకే ఒక పార్క్ ఉండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి.

పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏకైక పార్కుగా ఉన్నది. ప్రజ్ఞాపూర్ గ్రామంలో కూడా మరో పార్కును ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పాలకులు పట్టించుకోలేదు. స్థానిక కౌన్సిల్ సభ్యులు అనేకసార్లు అప్పటి మంత్రులు దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయింది. ఇదిలా ఉండగా హౌసింగ్ బోర్డ్ సమీపంలో హెర్బల్ పార్క్ ఉన్నప్పటికీ అందులోకి ప్రజల సందర్శనకు అవకాశం లేకపోయింది. పాండవులు చెరువు పై పార్క్ ఏర్పాటు చేయగా అక్కడ కూడా పూర్తిగా ఎండిపోతున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కు ఏకైక పార్కు రాజీవ్ ఉద్యోగులు, ఇతర వ్యాపారాలు చేసుకునే కుటుంబాలు సాయంత్రం పూట పిల్లాపాపలతో పార్కు వస్తున్నారు. మరికొందరు హెర్బల్ పార్క్ కూడా సందర్శనకు అనుమతించాలని కోరినప్పటికీ ఇప్పటివరకు అమల్లోకి రాలేదు. ఉన్న ఒక్క పార్కు అలసట తీర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. ప్రజ్ఞాపూర్ గ్రామంలో కూడా పార్కు ఏర్పాటు చేయాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు. పాండవుల చెరువు మాదిరిగా ఊర చెరువుపై గ్రీన్ గార్డెన్ ఏర్పాటు చేస్తే కొంత ఊరట కలుగుతుంది. కాలాలకు అతీతంగా పార్కులకు వస్తున్నప్పటికీ వేసవి సెలవు ఉన్నందున మరింత రద్దీగా పెరిగింది.

కొంత పూర్తై.. మిగతా పనులు కోసం ఎదురు చూపులు

- ఆగిన నాలుగు వరుసల రహదారి పనులు
- డివైడర్ పై వేయని హైమాస్ట్ లైట్లు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు ఆగిపోయాయి. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కాగానే పనులు మొదలు పెడుతామనే సంబంధిత కాంట్రాక్టర్ మాటలు అమలు కావడంలేదు.నంగునూరు మండల కేంద్రములోని వివేకానంద సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు 4 కోట్లు మంజూరయ్యాయి. 700 మీటర్ల పొడవు నాలుగు వరుసల రహదారి మధ్యలో డివైడర్ పై హైమాస్ట్ లైట్ల వెలుతురుతో నంగునూరు గ్రామానికి నూతన కళను తీసుకరావాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేయించారు.మొత్తం 700 మీటర్ల పొడవుకు గాను 400 మీటర్ల దూరం వరకు పనులు పూర్తి చేశారు.దీంట్లో భాగంగా నంగునూరు గ్రామంలోని కొత్త బస్టాండ్ వద్ద గల 40-50సంవత్సరాల పాత కల్వర్టును తొలగించి నూతన బ్రిడ్జిని నిర్మాణం పనులు పూర్తి చేశారు . బ్రిడ్జి నిర్మాణం తో కొత్త బస్టాండ్ వరకు నేరుగా ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.ఇది పూర్తి కాకపోతే తహశీల్దార్ కార్యాలయం ఎదుట నుంచి చెరువు మీదుగా ఉన్న సీసీ రోడ్డు పై ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండేదని ప్రయాణికులు తెలియజేశారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించారు.ఈ మధ్య నే





మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

నంగునూరు మండల పర్యటనలో వివేకానంద సర్కిల్ నుండి బస్టాండ్ వరకు నిర్మించిన పనులు బాగానే ఉన్నాయంటూ ముచ్చటించారు.మిగతా పనులు పూర్తైతే నంగునూరు మండల కేంద్రం జిగేల్ కానుంది.400 మీటర్ల నాలుగు వరుసల రహదారి విస్తరణ కోసం సంబంధింత కాంట్రాక్టర్ నానా అగచాట్లు పడినట్లు తెలుస్తోంది.రహదారి విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా కొందరివి స్థలాలు పోయాయి.నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు బాగానే ఉన్నాయంటూ కొందరు, వ్యాపారం కోసం రోడ్డుకు ఇరువైపులా స్థలాలు కొంటే రోడ్డు పనుల్లో పోయాయంటూ మరికొందరు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దగ్గరికి పోయిన సందర్భాలు ఉన్నాయి.ఎవరికి హామీ ఇస్తే పనులు ఆగిపోతాయనే ఉద్దేశంతో ఉండటం వల్ల పనులు చకాచకా జరిగాయి.ఇది బాగానే ఉన్నప్పటికీ మిగతా 300 మీటర్ల దూరం పనులు పూర్తైతే నంగునూరు మండల కేంద్రం ఇంకా జిగేల్ మంటుంది.కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డు పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ విషయం పై సంబంధిత కాంట్రాక్టర్ ను వివరణ కోరగా చేసిన పనులకు బిల్లులు ఆగిపోయాయి.డబ్బులు రాగానే మిగతా పనులు చేపడుతామని పేర్కొన్నారు.మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఈ పనులపై దృష్టి పెడితేనే బాగుంటుందని గ్రామస్తులు విన్నవించారు.

భారీ మెజార్టీతో వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

- గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామి రెడ్డిని భారీ మెజార్టీతో గెలుస్తారని గజ్వేల్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ అసమర్థత పాలన వల్లనే తెలంగాణలో కరువు వచ్చిందని.. మూడు నెలల కాలంలోనే బిఆర్ఎస్ లేని లోటు తెలుస్తుందని గజ్వేల్ నియోజకవర్గంలో ఏ మండలంలో వెళ్లిన బి ఆర్ ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని సమాచారం వస్తుందన్నారు. కాంగ్రెస్ అబద్దాలతో అధికారంలోకి వచ్చి కరువు తెచ్చిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు సాగునీరు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. కెసిఆర్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని.. చెరువులన్నీ నీళ్ల లేక వట్టి పోతున్నాయని అన్నారు.. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపీలు తెలంగాణ హక్కుల కోసం పోరాడుతారని అన్నారు..కెసిఆర్ బలపరిచిన అభ్యర్థి గెలుస్తారని ఆయన అన్నారు. పంటలకు నీళ్ల లేవు పండిన పంటలు కొనే పరిస్థితి లేదు హామీ ఇచ్చిన బోనస్ ఊసే లేదని అన్నారు..కాంగ్రెస్ మాయ మాటలకూ గజ్వేల్ ప్రజలు మోసపోలేదన్నారు. .ప్రజల్లో కెసిఆర్ కు మంచి ఆదరణ ఉందని అన్నారు. దీని ద్వారానే భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలుపొందుతారన్నారు. బిజెపి మాయమాటలను ప్రజలు నమ్మలేదని తగిన బుద్ధి చెప్తారని జూన్ 4న వచ్చే ఫలితాలు కాంగ్రెస్ బిజెపిలకు తగిన బుద్ధి వచ్చే విధంగా ఉంటాయని ఆయన అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గ ఎంతో అభివద్ధి చెందిందని ఆయన తెలిపారు.



భూముల విలువ పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

- రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు రాజలింగం

నవతెలంగాణ-సిద్దిపేట

భూముల విలువను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు రాజలింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రియల్ ఎస్టేట్ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇప్పటికే నత్తనడకలా సాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం భూముల విలువ పెంచడంతో పూర్తిగా డీలా అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి విలువ లో 7.5శాతం రిజిస్ట్రేషన్ వేల్యూ ఉంటుందని, భూమి విలువ పెరగడం ద్వారా రిజిస్ట్రేషన్ వేల్యూ పెరుగుతుందన్నారు. దీనివల్ల భూముల అమ్మకాలు, కొనుగోలు పూర్తిగా నిలిచిపోయి తమ జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పునర్ ఆలోచించి 7.5శాతం ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను మూడు శాతానికి తగ్గించి, భూముల విలువలను అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులమంతా కలిసి ఆందోళన చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, రంగయ్య, కార్యదర్శి దరిపల్లి శ్రీనివాస్, చిన్నా, సభ్యులు నర్సింలు, బాలయ్య, ముగిలి శ్రీనివాస్, చింతల యాదగిరి, అడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎంసెట్ ఫలితాలలో ప్రతిభ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సిద్దిపేట

శనివారం వెలువడిన టీజీ ఎంసెట్ ఫలితాలలో పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సమ్రీన్ 16208, బిలాల్ ఉద్దీన్ 11900, అనిరుధ్ 7379, ప్రసన్న 17527వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. మంచి ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.



మెదక్ ఎంపీ సీటును మోడీకి బహుమతిగా ఇస్తాం

నవతెలంగాణ- గజ్వేల్

మెదక్ పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయమని ఇది మోడీకి బహుమతిగా ఇస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, ములుగు మండల అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్, జగదేవపూర్ మండల అధ్యక్షులు దాసరి ఐలయ్య యాదవ్, మర్కుక్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి,బీజేవైఎం జిల్లా నాయకులు మఠం మహిపాల్ యాదవ్ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో ఓటింగ్ సరళి పై మండలాల అధ్యక్షులతో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు చర్చించడం జరిగిందన్నారు. కేంద్రంలో 400 సీట్లలో మెదక్ పార్లమెంట్ కూడా కచ్చితంగా ఉంటుందని మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడనుందని ధీమా వ్యక్తం చేశారు..

సబ్సిడీ పై జీలుగ, పచ్చి రొట్టె విత్తనాలు

నవతెలంగాణ-తొగుట

సబ్సిడీ పై జీలుగ, పచ్చి రొట్టె విత్తనాలు అందు బాటులో ఉన్నవవని మండల వ్యవసాయ అధి కారి మోహన్ తెలిపారు. మండలంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో రైతులకు 60 శాతం సబ్సిడీ పై జీలుగ పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులోఉన్నాయని అన్నారు. రైతు సోదరులు తమ పట్టా దార్ పాస్ పుస్తకం, ఆదార్ కార్డు తో వ్యవసాయ విస్తరణా అధికారుల వద్ద పర్మిట్ పొంది ప్రభుత్వ రాయితీ విత్తనములు తీసుకోవాలని సూచిం చారు. ఇట్టి విత్తనముల 30 కేజీ సంచి రాయితీ పోను రూ. 1116 చెల్లించి తీసుకోవాలని కోరారు. ఈ అవకాశం రైతు లు సద్వినియోగం చేసుకోవా లన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కొత్త విద్యా సంవత్సరంలో పలు కోర్సుల్లో మొదటి దఫా ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డీ.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు,ఆప్షన్ల దాఖలును జూన్ 10వ తేదీలోపు చేసుకోవాలని సూచించారు.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



చిన్నకోడూర్ అభివద్ధి నిధుల సమాచారం కొరకు దరఖాస్తు

నవతెలంగాణ-సిద్దిపేట

2014 నుండి 2024 వరకు చిన్నకోడూరు మండలంలో అభివద్ధికి వచ్చిన నిధుల వివరాలు అందించాలని ఆర్టిఐ చట్టం ద్వారా జెడ్పి సీఈఓను కోరినట్లు అశోక్, శేఖర్లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ గతంలోనే మండల అభివద్ధి నిధులను గురించి ఎంపీడీవోను వివరాలను అడిగితే సరిగా ఇవ్వలేదన్నారు. అందుకే జెడ్పి సీఈఓను ఆర్టిఐ ద్వారా అభివద్ధి నిధుల వివరాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

టీజీ ఎంసెట్ ఫలితాలలో మెరసిన మాస్టర్ మైండ్స్ విద్యార్థులు

నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని మాస్టర్ మైండ్స్ విద్యార్థులు నేడు వెలువడిన ఎంసెట్ ఫలితాలలో ప్రభంజనం సష్టించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ మాట్లాడుతూ స్వాతిముత్యం రాష్ట్రస్థాయిలో 7110 ర్యాంకును, కార్తీక్ రాష్ట్రస్థాయిలో 9266 ర్యాంకును సాధించినట్లు తెలిపారు. మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు





నవతెలంగాణ-కొండపాక

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తమ బంధువుల గుర్రైన వెలకట్ట గ్రామానికి వచ్చి తిరిగి వెళుతుండగా దుద్దడ గ్రామంలో ముందుగా వెళుతున్న గ్రామానికి చెందిన కమాల్ ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో అతని కాలు విరిగినట్లు తెలిపారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

ఉపాధి హామీ డబ్బులు ఇప్పించండి సారూ..



నవతెలంగాణ-మర్కుక్

ప్రతీరోజు ఉపాధి హామీ పనికి వెళ్తున్నా డబ్బులు మాత్రం రావడం లేదని.. వెంటనే డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని బాధితురాలి కుమారుడు అప్పాల శ్రీనివాస్ అనే వ్యక్తి ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశాడు. అతడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అప్పాల లక్ష్మి ప్రతిరోజు ఉపాధి హామీ పనికి వెళ్తున్నా. ఆరు నెలలుగా కూలి డబ్బులు రావడం లేదు. ఈ విషయమై పలుమార్లు ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, టీఏ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శతి రాణిని అడిగినా మాట దాటవేస్తున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నది.

టీఎస్ బదులు టీజీగా మార్చాలి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో ఇకనుంచి టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిందని.. కాబట్టి ఇకనుంచి టీఎస్ స్థానంలో టీజీని వాడాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్‌కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టీఎస్‌కు బదులు టీజీగా మార్చాలని ఆదేశించారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈనెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

'సాయి కృష్ణ హాస్పిటల్' లో ప్రసవం అయిన మహిళ మృతి

నవతెలంగాణ-రామాయంపేట

రామయంపేట పట్టణంలోని 'సాయి కృష్ణ హాస్పిటల్' లో ప్రసవం అయిన మహిళ తీవ్ర రక్తస్రావంతో మృతి చెందింది. బాధితులు, మండల వైద్యాధికారి హరిప్రియ కథనం ప్రకారం రామాయంపేట పట్టణం, దళిత కాలానికి చెందిన ప్రతాప్ అనే వ్యక్తి, సాయి కృష్ణ హాస్పిటల్ లోనే కాంపౌండర్ గా పనిచేస్తున్నాడు. అతని భార్య ఎస్తర్ గర్భం దాల్చాగా, అదే హాస్పిటల్ లో ప్రతినెల పరీక్షలు చేయించుకుంటున్నారు. కాగా శుక్రవారం రాత్రి ఎస్తర్ కు ప్రసవ నొప్పులు రావడం తో సాయి కృష్ణ హాస్పిటల్ కు వెళ్లారు. నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయగా, ప్రసవంలోనే పుట్టిన బిడ్డ మరణించింది. తల్లికి తీవ్ర రక్తస్రావం కావడంతో హుటాహుటిన హైదరాబాద్ తరలించాలని కుటుంబ సభ్యులకు సూచించింది. తీవ్ర రక్తస్రావంతో ఉన్న ఆ మహిళను హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది. ఈ విషయమై జిల్లా వైద్యాధికారులు విచారణ జరుగుతున్నట్టుగా తెలిసింది.

ప్రభుత్వ ఉద్యోగిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

- ఎస్సై నవతా గౌడ్

నవతెలంగాణ -వెల్దుర్తి

అకారణంగా ప్రభుత్వ ఉద్యోగి అయిన గ్రామపంచాయతీ సెక్రెటరీ పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్ తెలిపారు. శనివారం మండల పరిధి ఆరెగూడెం గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి తోమేటి రాజేశం విధులు నిర్వహిస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన కావేటి శేఖర్ నా ఇంటి ముందు డ్రైనేజ్ ని ఎందుకు నిర్మిస్తున్నావు అని దుర్భాషలాడుతూ కాలర్ పట్టి బయటకు లాగి బయట ఉన్న కట్టెతో దాడి చేసే ప్రయత్నం చేశారు. అంతలో అప్రమత్తమైన నేను కర్రను లాక్కొని విడిపించుకున్నాను అన్నారు. గతంలోనే అతని ఇంటి ముందు డ్రైనేజీ ఉండేదని చెప్పిన వినకుండా దాడి చేయడం జరిగిందన్నారు. అతని ద్వారా నాకు ప్రాణభయం ఉందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే కావేటి శేఖర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవత గౌడ్ తెలిపారు.

రైతులకు అందుబాటులో జీలుగుగా విత్తనాలు



నవతెలంగాణ-కొండపాక

రైతులకు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తెలిపారు మండల పరిధిలోని వెలకట్ట గ్రామం వద్ద ఉన్న ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జీలుగా , జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జీలుగ1130, జనుము 1460 రూపాయలు అని తెలిపారు. అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకుని వెళ్లాలని సూచించారు

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎం.ఎల్.సి



నవ తెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని వెలికట్ట గ్రామానికి చెందిన జర్నలిస్టు పురుషోత్తం తండ్రి యాదగిరి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మతి చెందాడు .విషయం తెలుసుకున్న ఎంఎల్సి యాదవ రెడ్డి శనివారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ ,మాజీ సర్పంచ్ రమేష్ బాబు, శేఖర్,పెరుగు స్వామి, కనకయ్య తదితరులు ఉన్నారు

రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలు పంపిణీ

- అందుకున్న జగదేవపూర్ గ్రామస్తులు



నవతెలంగాణ-జగదేవపూర్

భద్రాచలం దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి 100 కిలోల ముత్యాల తలంబ్రాలు అందించారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వందలాది భక్తులకు భద్రాచల ముత్యాల తలంబ్రాల పవిత్రత గురించి తెలియజేసి అందించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కళ్యాణానికి జగదేవపూర్ గ్రామంతో పాటు తెలంగాల రాష్ట్ర వ్యాప్తంగా 150 కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు. ఈ గోటి తలంబ్రాలలో పాల్గొన్న భక్తులందరికి రామకోటి సంస్థ అందించనున్నాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగుళ్ల పల్లి వెంకటేశం, చంద్ర శేఖర్, కుకుటం కొండలు, మరిపడిగే వెంకటేశం, పెద్ది శంకర్, మరిపడిగే రామకిష్ణ, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

మొండి బకాయిలకు మోక్షం ఎప్పుడో..

- రేవంత్ సర్కార్‌కు తాజా మాజీ సర్పంచ్ల పై కనికరం వచ్చేనా
- నిధులు ఇవ్వండి పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్ లు పడిగాపులు

నవతెలంగాణ-దౌల్తాబాద్

తెలంగాణలో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. గ్రామాల్లో లక్షలాది రూపాయలతో సర్పంచ్‌లు పనులు చేశారు. సంవత్సరాలు గడిచినా సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు రాలేదు. ఇప్పుడు సర్పంచ్ పదవి లేదు.. తమ పెండింగ్ బిల్లులు వస్తాయా రావా అన్న టెన్షన్ మాజీలైన సర్పంచ్‌ల్లో నెలకొంది. సిద్దిపేట జిల్లాలో గ్రామ పంచాయతీల ద్వారా చేపట్టిన పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినా బిల్లులు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పదవీలో ఉన్నప్పుడే బిల్లుల కోసం ట్రెజరీల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పే నేతలు గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు అందించడం లేదు. గ్రామ పంచాయతీల నిర్వహణకు స్టేట్ కార్పొరేషన్ నిధులు ఇంకా రిలీజ్ కాలేదు. ఎస్ఎఫ్‌సీ నిధులు 11 నెలలుగా నుంచి రావడంలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం అందించే 14వ ఆర్థిక సంవత్సర నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు ఎప్పటికప్పుడు నిధులు అందించి గ్రామాల అభివద్ధికి దోహదపడాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నిధులు నిలిపి వేయడంతో అభివద్ధి కుంటుపడుతుందని ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పదవీ కాలం ముగిసిన గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని మాజీ సర్పంచులు వాపోతున్నారు. దౌల్తాబాద్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా మాచినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శే రిల్ల , శే రు పల్లి బందారం గ్రామపంచాయతీ లోని నర్సంపేట, గోవిందా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పూసాంపల్లి మొత్తం జనాభా ప్రాతిపదికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తాయి. గ్రామాల్లో ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతారు. గతేడాది నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో గ్రామాల్లో కొనుగోలు చేసిన ట్రాక్టర్ ఈఎంఐ, ట్రాక్టర్‌లో డీజిల్, కరెంట్ బిల్లులు, మురికి కాలువల శుభ్రత, వీధిలైట్లు, వాటర్‌పైపులైన్‌ల లీకేజీలు, రోడ్ల శుభ్రత తప్పక చేయాల్సినవి కావడంతో సర్పంచులు కొందరు సొంత డబ్బులతో చేపట్టారు. మరికొందరు అప్పు చేసి ఖర్చు చేశారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా సర్పంచులకు కోట్లలో బకాయిలు రావాల్సి ఉన్నట్లు సమాచారం. బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతో సర్పంచులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు చేసిన వెంటనే నిధులు ఇవ్వాల్సి ఉంది. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినా బకాయిల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉంది. బిల్లులు అందక అప్పుల్లో కూరుకుపోయామని... వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచులు డిమాండ్ కోరుతున్నారు.



పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా వారికి ముదిరాజు సోదరులు వారికి ఘనంగా స్వాగతం పలికారు . అమ్మవారి ఆశీస్సులు పొందారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యల వల్ల వ్యవసాయ రంగంలో గణనీయంగా మార్పులు వచ్చాయన్నారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత చెరువులలో ఉచితముగా చెరువులో చేపలను వదలడం జరిగిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి గత ప్రభుత్వం తీసుకున్న చర్యలు గుర్తుచేశారు. గత కేసీఆర్ సర్కారు నీలి విప్లవాన్ని సృష్టి ంచిందాని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామీణ దేవాలయాలకు అధిక ప్రాధాన్యత నుంచి అభివృద్ధి చేసినట్లు వారు గుర్తు చేశారు. కెసిఆర్ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి పెద్దపీట వేసినట్లు వారు చెప్పారు. యాదాద్రి ఆలయం తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన కేసీఆర్ కృషిచేసినట్లు వారు అన్నారు.. అనంతరం



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు,ముదిరాజ్ సంఘ పెద్దలు, సాధారంగా స్వాగతం పలికి వారికి తీర్థప్రసాదాలు అందచేసిన అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ప్యాక్స్ డైరెక్టర్ చడా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, అహ్మద్, అగయ్య ముత్యం గౌడ్, సత్య గౌడ్,బుచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, రామ గౌడ్, గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు కె ఎల్లయ్య, రాజు, రమేష్, నరేష్, కనకయ్య, సింహం, రాంచంద్రం, సత్యం, నర్సింలు, బాలయ్య, పోచయ్య, బిక్షపతి, శేఖర్, వెంకట్, చంద్రం , తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలలో భాగంగా వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య శేఖర్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ 8 గంటలకు గోపూజ 10 గంటలకి 108 కలశాలతో అమ్మవారికి అభిషేకం 11 గంటలకు కుంకుమార్చన అమ్మవారి పారాయణం ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలతో పాటు వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారిచే నూతనంగా ఏర్పాటు చేయబడిన వాసవి క్లబ్ యూత్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , వాసవి క్లబ్ వనిత గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సారెడ్డి, గోల్డెన్ కె సి జి ఎఫ్ మలే యోగేశ్వరరావు , గోల్డెన్ కె సి జిఎఫ్ గంప శ్రీనివాస్ గవర్నర్ భానూరి నరసింహులు , కాసం నవీన్ , మంకాల శ్రీనివాస్ , తొడుపునూరి కష్ణవేణి గంప కష్ణమూర్తి ఇరుకుల ప్రదీప్ బుజ్జా మురళీధర్ , పుల్లూరు శివకుమార్ , మంచాల శ్రీనివాస్ , నేతి వేణు కుమార్ సిద్ది బిక్షపతి అత్తిలి లక్ష్మయ్య , నంగునూరు సత్యనారాయణ అత్తిలి శ్రీనివాస్ , గోలి సంతోష్ ,



రావి కంటి చంద్రశేఖర్ ఉప్పల మెట్టయ్య , మరుమాముల ఓంకారం , ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం , కైలాస ప్రశాంత్ ఉమేష్ ఈరోజు వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన జిల్లా ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్ , కోశాధికారి కాపర్తి సంతోష్ మరియు వాసవి క్లబ్ వనిత అధ్యక్షులుగా మరియాల అనిత ప్రధాన కార్యదర్శిగా తేరాల పద్మ కోశాధికారిగా మహంకాల చంద్రకళ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది .

గెలుపు పై ఎవరి ధీమా వారిదే

- ఓట్లు ఎటుపడ్డాయి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్న అభ్యర్థులు

నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ లోకసభకు జరిగిన ఎన్నికలలో గెలుపు పై ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. తామే గెలుస్తామని, ఓటర్లు తమను ఆదరించారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 13న మెదక్ లోక సభకు ఎన్నికలు జరిగిన విషయము విధితమే. కాగా జూన్ 4న ఎన్నికల ఫలితాలు తెలవలున్నాయి. సుమారు మరో 15 రోజులు ఫలితాలు తెలవడానికి గడువు ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటింగ్ సరళి ఎలా జరిగింది, ఓట్లు ఎటుపడ్డాయి తెలుసుకోవడానికి వివిధ నియోజకవర్గాలకు చెందిన తమ సన్నిహితులతో, రాజకీయ ప్రముఖులతో, ఇతర నేతలతో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఫోన్లు చేసి మీ నియోజకవర్గంలో... మీ పట్టణంలో ఓటింగ్ ఎలా జరిగింది, ఏ పార్టీకి ఎక్కువ ఓట్లు పడే అవకాశాలు ఉన్నాయి, మీరు ఏమైనా సర్వే చేశారా అంటూ పోటీలో ఉన్న కొంతమంది అభ్యర్థులు రాజకీయ విశ్లేషకులకు, ప్రముఖ జర్నలిస్టులకు, కుల పెద్దలకు ఫోన్లు చేసి సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఓట్లు పడ్డాయో లేదో తెలుసుకునే ప్రయత్నాన్ని చేస్తున్నారు.

ఎవరి ధీమా వారిదే...


మెదక్ లోకసభకు జరిగిన ఎన్నికలలో ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ ఉంది. ఈ మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులలు తామే గెలుస్తామని, ఓటర్లు తమకే పట్టం కడతారని, తాము నిర్వహించిన ప్రచారం తమకు మేలు చేస్తుందని, తామే గెలుస్తామని ఎవరి దీమా వారే వ్యక్తం చేస్తున్నారు. తమ కుల సంఘపు ఓట్లు తమకే పడతాయని, ప్రభుత్వ తీసుకొచ్చి పథకాలు తమ గెలుపుకు దోహదపడతాయని, ప్రభుత్వ వ్యతిరేకతనే తమకు కలిసి వస్తుందని ఇలా అభ్యర్థులు ఎవరికి వారే అంచనా వేసుకుంటున్నారు. నియోజకవర్గాలుగా పోలైన ఓట్లలో, గత అసెంబ్లీ ఎన్నికలలో పోలైన ఓట్లతో పోల్చుకుంటూ, ఏ పార్టీకి ఎక్కువ ఓట్లు వస్తాయో అనే అంచనాను వేసుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ జూన్ 4 వరకు గెలుపు ఎవరిది అని తెలుసుకోవడానికి ఆగాల్సిందే.

రైతులు అధైర్య పడవద్దు..

- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం...
- ఆగస్టు 15 లోగా రూ.2లక్షల రుణమాఫీ : డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక

పండించిన ప్రతి ధాన్యం గింజను కాంగ్రెస్ సర్కార్ కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు.గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి భువనగిరి సభలో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోగా రూ.2 లక్షల రుణమాఫీని చేసి తీరుతామని స్పష్టం చేశారు.శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడారు.ఇప్పటికే 80 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,మిగిలిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కాంగ్రెస్ సర్కార్ కొనుగోలు చేస్తుందన్నారు.పేద ,సన్న కారు రైతులకే రైతుబంధును అందిస్తామన్నారు.అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 10 ఏళ్లుగా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.లెక్కలే చూపని బీఆర్ఎస్ కు తమ సర్కార్ ను విమర్శించే అర్హత లేదన్నారు.తమ సర్కారు రాష్ట్ర ఆర్థిక ప్రగతి నివేదిక ను అసెంబ్లీలో శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన ఐదేళ్లకే పగుళ్ల ఏర్పడడం బీఆర్ఎస్ అవినీతి పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్,పోచంపాడు వంటి ఎన్నో ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేవన్నారు.నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్



ఇళ్ల లబ్ధిదారులు నేటికీ అసౌకర్యాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రాష్ట్ర బడ్జెట్ లో తమ సర్కారు రూ.22వేల కోట్లను కేటాయించిందని,ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.ఈ నెలాఖరులోగా మిగిలిన వడ్లను తమ సర్కార్ కొనుగోలు చేస్తుందని,ఈ విషయంపై కాంగ్రెస్ కార్యకర్తలు రైతులకు ధైర్యం చెప్పాలని సూచించారు.ఈ మీడియా సమావేశంలో డీసీసీ కార్యదర్శి ఏలూరి కమలాకర్,మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి,కాంగ్రెస్ నాయకులు బాలకష్ణ,దుద్దెడ స్వామి, ఐలయ్య రాజేందర్, నర్సింలు, రాజేష్, శ్రీనివాస్, బ్యాగరి నవీన్,కిషోర్,కాంతమ్మపలువురు పాల్గొన్నారు.

జాతియా లోక్ అదాలత్ ను విజయవంతంచేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె. సాయి రామా దేవి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జూన్ 8 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారానికి సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సాయి రామా దేవి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని పోలీసు, ఎక్సైజ్, రెవిన్యూ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు సహకరించాలని, రాజపడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీ మార్గం ద్వారా వారి కేసులను పరిష్కరించుకునేల కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రెటరీ

స్వాతి రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి

మిలింద్ కంబ్లె, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, సబ్- ఇన్స్పెక్టర్స్, కోర్టు కానిస్టేబుల్స్, న్యాయసేవ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దూళ్మిట్ట కేజీవిబి పాఠశాల వసతులను పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల వసతులను సిద్దిపేట జిల్లా డీఈవో శ్రీనివాస్ రెడ్డి, శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పునర్ ప్రారంభం అయ్యేలోపు కస్తూర్బా గాంధీ పాఠశాల లో వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుద్దాల రేణుక నర్సింలు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు. పాల్గొన్నారు

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి వేడుకలు



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర దేవాలయంలో కన్యకా పరమేశ్వరి వేడుకలు ఘనంగా చేశారు. అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో అభిషేకము, కుంకుమార్చన తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు .కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాచం నవీన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం.కుకునూరుపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం, కుకునూర్ పల్లి ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతి , కొండపాక మండల వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జీలుగా సాగుతో భూసారం పెరుగుదల

- సబ్సిడీపై జీలుగ విత్తనాలు
- మండల వ్యవసాయ అధికారి నరేష్



నవతెలంగాణ - కొమురవెల్లి

జీలుగా సాగుతో సేంద్రీయ కర్బన శాతం పెరిగి పొలంలో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ లో సబ్సిడీపై వచ్చిన జీలుగా విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం లో పచ్చి రొట్టె ఎరువు విత్తనాలు (జీలుగా) 60 శాతం సబ్సిడీ పైన అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు కావలసిన రైతు సోదరులు తమ పట్టాదార్ పాసుబుక్ జిరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్ తో గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని (ఏఈఓ) ను సంప్రదించాలన్నారు. ఈ జీలుగా విత్తనాలను పొలంలో చల్లుకొని 45 రోజుల తర్వాత, సగం పూత దశలో పొలంలో కలియదున్నాలన్నారు. ఇలా చేయడం వలన భూమిలో ఉన్న చౌడు గుణము తగ్గి సేంద్రీయ కర్బన శాతం పెరిగి భూమి లో సారం పెరుగుతుందన్నారు. రైతు సోదరులు జీలుగ పంటను సాగు చేయాలన్నారు. ఒక ఎకరానికి కావలసిన విత్తన మోతాదు 12 కిలోలు. సబ్సిడీ పైన 30 కిలోల బ్యాగ్ 1116/- రూపాయలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.